

ఘనంగా సిక్కోలు ముద్దుబిడ్డ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రణస్థలం : పౌర విమానయాన శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని క్యాంప్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు కార్యకర్తలు, నాయకులు ముప్పిడి సురేష్, పిసిని జగన్నాథం నాయుడు మధుబాబు అప్పలనాయుడు కేక్ కట్ చేసి కేంద్ర మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

సిక్కోలు అభివృద్ధి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతోనే సాధ్యం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : చిక్కోలు ప్రజల అభివృద్ధి కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతోనే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, మెండ అప్పారావు, కుశెట్టి కాంతారావు, పుక్కల్ల శ్రీనివాసరావు, పంగ అసిరి నాయుడు, సూరాడ ధనరాజు అన్నారు. బుధవారం రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవ వేడుకలు సంతబొమ్మాళి పంచముఖాంజనేయ స్వామి, గోదావరిపోలమ్మ ఆలయ ప్రాంగణంలో సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ కేడర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తండ్రికి తగ్గ తనయుడిగ, ఇంతింతై ముటుడింతై అన్న చందంగా రాజకీయ రంగంలో ప్రవేశించిన నాటి నుంచి, అంచెలంచెలుగా కేంద్రమంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలు ఎంతో అదృష్టవంతులని ఒక సరైన యువనాయకుడికి దేశంలో ఉన్నత స్థానమైన పార్లమెంటుకు పంపించారని, కేంద్ర ప్రభుత్వం సైతం రామ్మోహన్నాయుడుకి అత్యున్నతమైన స్థానం కల్పించి పౌర విమానాయన శాఖ మంత్రిగా గుర్తింపు ఇచ్చారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూరాడ దాసురాజు, సూరాడ రాయుడు, సూరాడ భీమారావు, పుక్కళ్ళ శ్రీనివాసరావు, వరపటి రాజశేఖరరెడ్డి, బైపల్లి మోహన్ రావు, సుగ్గు స్వరూపరెడ్డి, అల్లు రమేష్, శవ్వాన ప్రసాదరావు, మోడీ రామచంద్రరావు, సిమ్మ గోవిందరావు, ఆరంగి వసంతరావు, ఎన్ని గౌరీ నాయుడు, ఎన్ని ఢిల్లీశ్వరరావు, ఎన్ని నాగేశ్వరరావు, కూచెట్టి భానుప్రకాశ్, బెండి అరుణ్, ఏ. చలపతిరావు, వజ్జ ప్రభాకర్, టి. బాలకృష్ణ, వారాధి చంటి, దుమ్ము రాణప్రతాప్, చింతాడ భీమారావు, కొర్రాయి అప్పన్న, సూరపు లక్ష్మనాయుడు, టంకాల రామారావు, అల్ల దానేసు, మెండ త్రినాథరావు (సాయిరాం), దూపాన కృష్ణారావు, దూపాన రామారావు, కొండాల చిట్టయ్య, పిట్ట రాజులు, శ్రీరంగం రాజులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏపీఈఏపీ సెట్ బైపీసీ స్ట్రీమ్ తుది కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఏపీఈఏపీ సెట్-2024 బైపీసీ స్ట్రీమ్లో అడ్మిషన్లకు తుది కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైందని సహాయ కేంద్రం నవ సన్వయకర్త, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) ప్రిన్సిపాల్ డాక్టర్ బి.జానికి రామయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలి పారు. బీఈ/బీటెక్ బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ ఇంజనీరింగ్, అగ్రికల్చరల్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, బీ ఫార్మసీ, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారన్నారు. ఈ నెల 19,20 తేదీల్లో ఆన్లైన్లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ పూర్తిచేసి సర్టిఫికేట్ల పరిశీలన చేయించుకోవాలన్నారు. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు కళాశాలలు, కోర్సుల కోసం వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకో వాలన్నారు. ఈ నెల 22న ఆప్షన్ల నమోదులో మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 24న సీట్ల కేటాయింపు వివరాలను కన్వీనర్ ప్రకటిస్తారన్నారు. సీటు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో ఈ నెల 24 నుంచి 26వ తేదీలోగా రిపోర్ట్ కావాలన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - పలాస : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నిర్వహించిన అంతర కళాశాల ఖోఖో పోటీలలో పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బాలురు విభాగంలో ఐదుగురు, బాలికలు విభాగంలో ఒకరు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె విలే కరులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ గణపతి ఫైనల్ ఇయర్ బిఏ, ఎస్ ప్రదీప్ సెకండ్ ఇయర్ బిఎస్సి, ఎస్ వాసుదేవరావు ఫైనల్ ఇయర్ బిఏ, ఎస్ వంశీ ఫైనల్ ఇయర్ బీఎస్సీ, ఎస్ చంటి ఫస్ట్ ఇయర్ బీకాం. మరియు బాలిక విభాగము నందు కే దీపిక ఫైనల్ ఇయర్ బి ఎస్సి,పై విద్యార్థులు యూనివర్సిటీ అంతర పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. బాలురు విభాగం పోటీలు సెంట్రల్ యూనివర్సిటీ చెన్నైలో జరుగుతాయని, బాలికల విభాగం పోటీలు పాండిచ్చేరిలో జరుగుతాయని ఆమె తెలిపారు. కళాశాల స్థాపించి మూడు సంవత్సరాలలో విద్యార్థులకు అంతర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి పోటీలకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ పి.మధును ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

బాప్టిస్ట్ ఆలయంలో 150 మంది పేదలకు వస్త్రాలు, ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం నగరంలో గల తెలుగు బాప్టిస్ట్ ఆలయంలో రెండవ ఆరాధన కమిటీ అధ్యక్షతన మంగళవారం సాయంత్రము ఘనంగా లెప్రసీ మరియు బెగ్గర్స్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను సంఘ సేవా సొసైటీ సెక్రెటరీ ఎమ్మెస్సీ శేఖర్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన ప్రెసిడెంట్ ఆనంద్ రత్నకుమారు లు కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి రెవరెండ్ ఆర్. అశోక్ కుమార్ దైవ వాక్యాన్ని అందించారు. అలాగే అనుబంధ సంఘమైన చింతవలస సంఘ కాపరి జి కిరణ్ క్యాండిల్ లైట్ సర్వీసు చేశారు. ఈ క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేయడంలో సంఘ పెద్దలు, సంఘ సేవా సొసైటీ సభ్యులు, కమిటీ సభ్యులు, సంఘ స్త్రీల సమాజం వారు మరియు యవ్వనస్తులు, విశ్వాసులు ముఖ్యపాత్ర వహించి నట్లు ఆనందరత్న కుమార్ తెలిపారు. ఈ క్రిస్మస్ వేడుకలలో సుమారు 150 మంది లెప్రసీ కుటుంబాలకు వస్త్రాలు మరియు ఫుడ్ పాకెట్స్ మరియు బెగ్గర్స్(బిక్షాటన) చేసుకునే 20 కుటుంబాలు వారికి రేషను మరియు రగ్గులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సంఘ సేవ సొసైటీ ప్రెసిడెంట్ ఎం ఆనంద్ రత్నకుమార్ సెక్రటరీ ఎంఎస్సీ శేఖర్ ట్రెజరర్ వి సునీల్ తోపాటు సంఘ స్త్రీల సమాజం వారు, యవ్వన సమాజం వారు మరియు కోర్ కమిటీ సభ్యులు, పెద్దలు, సంఘ విశ్వాసులు సుమారు 200 మంది హాజరై దిగ్విజయంగా కార్యక్రమాన్ని దేవునికి మహిమకరంగా నిర్వహించారు.

జిల్లా టీడీపీ ఆశాజ్యోతి 'కింజరాపు రామ్మోహన్నాయుడు'
ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి.. కింజరాపు రామ్మోహన్నాయుడు అని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు కూటమి అభిమానులతో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత కింజరాపు ఎర్రంనాయుడు మరణాంతరం తెలుగుదేశం పార్టీకి జిల్లాలో భవిష్యత్తు లేదని చాలా మంది పార్టీని విడనాడారన్నారు. అలాంటి క్లిష్ట తరుణంలో ఎం.పి, రామ్మోహన్నాయుడు రాజకీ యాల్లోకి అడుగుపెట్టి, మూడు సార్లు శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికై, దేశం పార్టీకి కీలకమైన అభ్యర్థిగా తన సత్తా చాటారు. ఇలాంటి పుట్టినరోజులు చిరంజీవి రామ్మోహన్ నాయుడు మరెన్నో జరుపుకొని, రాజకీయాల్లో ఎవరెస్ట్ ఎత్తుకు ఎదగాలని తన ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, 20వ వార్డు మెంబర్, బతకల సంతోషి, టీడీపీ నాయకులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, భైరి భాస్కరరావు, శిమ్మ లక్ష్మణ రావు, బెవర రాము, పూతి రమణ, అడపా చంద్ర శేఖర్, జల్లు చంద్రమౌళి, జామి వెంకటరావు, పీస కృష్ణ, బోయిన సతీష్, కోరాడ రామచంద్రరావు, బోయిన ఆనందరావు, బలగ భారతి, పుచ్చల కల్పన, మల్లా భూలక్ష్మీ, గుణుపురం రామలక్ష్మీ, బలగ ప్రహర్షకుమార్, బతకల గోపి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి

విశాలాంధ్ర - టెక్కలి/కోటబొమ్మాళి: ఘోర రోడ్డు ప్రమాదంలో బుధవారం ఉపాధ్యాయురాలు మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. కోటబొమ్మాళి మండలం పాకివలస గ్రామ సమీపంలో ఒ కారు టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్ను ఢీకొని పల్టీలు కొడుతూ అవతలి రోడ్డు భాగంలో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయురాలు సంపతీరావు త్రివేణి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టింది. వెంటనే ద్విచక్ర వాహనం బోల్తా పడడంతో ఉపాధ్యాయురాలు త్రివేణి అక్కడకక్కడే గాయాలపాలై మృతి చెందింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలుతో బయటపడ్డారు. మృతిచెందిన త్రివేణి ఆముదాలవలస మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన మహిళ. గత కొన్ని రోజులుగా త్రివేణి టెక్కలి మండలం సన్యాసపేట ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. ప్రతిరోజు లాగే బుధవారం కూడా తను పాఠశాల కి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. త్రివేణికి ఇద్దరు ఆడపిల్లలు తను చిన్నవయసులోనే ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించి తన కుటుంబాన్ని చూసుకుంటూ సంతోషంగా జీవనం సాగిస్తూ సమయంలో ఇలాంటి ఓ కారు రూపంలో ప్రమాదం వచ్చి మృతి చెందడం చాలా ఘోరమని స్థానికులు కుటుంబీకులు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు కన్నెమున్నేరు కారుస్తున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడల పట్ల ఆసక్తి చూపాలి..ప్రారంభమైన రీజనల్ స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ఎచ్చెర్ల శాసనసభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు రోజుల పాటు జరగనున్న ప్రాంతీయ స్థాయి అంతర పాలిటెక్నిక్ -2024 స్పోర్ట్స్ మీట్ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల కూడా శ్రద్ధ చూపాలన్నారు. క్రీడల్లో ఉత్సాహంగా ఉన్న విద్యార్థులు చదువులో కూడా చురుకుగా ఉంటారన్నారు. సరైన ప్రణాళికతోనే నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. క్రీడలతోనే క్రమశిక్షణ, సాయపడే గుణం, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని చెప్పారు. లక్ష్యసాధనలో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్ ఉన్న ఎచ్చెర్ల వరకు ఐటీ హబ్ను విస్తరించాలని మంత్రి నారా లోకేష్ను కోరగా, అందుకు ఆయన సమ్మతించారన్నారు. దీని వల్ల ఈ జిల్లాకు చెందిన యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు తగ్గుతాయని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. జానకిరామయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో నిబడీకృతమై ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు టెక్కు, స్పోర్ట్స్ మీట్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్లు వికార్పాల్, గోపి. గంగస్వామి, సింహాచలం, మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు. కూటమి నేతలు ముప్పిడి సురేష్, సంపతిరావు నాగేశ్వరరావు, వావిలపల్లి రామకృష్ణ పైడి అన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు పిన్నింటిపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలుపుదల

విశాలాంధ్ర - పోలాకి : పిన్నింటిపేట సబ్ స్టేషన్ పరిధిలో గల మెయింటినెన్స్ వర్క్స్ జరుగుచున్నాయి కావున ఫీడర్ పరిధిలో గల అన్ని గ్రామాలకు తేదీ : 20.12.2024, శుక్రవారం నాడు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పిన్నింటిపేట టౌను మరియు పరిధిలో ఉన్న అన్ని ఆక్వా సర్వీస్ లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విషయాలు గమనించి ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శంకర్ రావు విలేకరులకు తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ రాము పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దుని, మాదకద్రవ్యాల వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాలు గురించి అవగాహన కలిగి ఉండాలని, వాటినుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో తరచూ రోడ్లపై అనేక ప్రమాదాలతో మృతి చెందుతున్నారని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడవకూడదని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు వినియోగించకుండా అవసరానికి తగ్గట్టు వాడుకోవాలని తెలిపారు. అనంతరం ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మురళి మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలో ఉన్నప్పుడు విద్య కోసం ఆలోచించాలి కానీ జీవితం నాశనం చేసే మాధకద్రవ్యాల కోసం ఆలోచన చేయకూడదని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎస్ ఎఫ్ డీ కన్వీనర్ మదన్ మాట్లాడుతూ చదువుతూ జీవితంలో విజయం సాధిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రోఐంకి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలన చేయండి..



విశాలాంధ్ర - హిరమండలం : బుధవారం హిరమండలం పెద్ద కోరాడలోని శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల, శ్రీరామ జూనియర్ కళాశాల విద్యార్థులకు జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా మండల వినియోగదారుల సంఘ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మోసపూరిత ప్రకటన పై జాగ్రత్త వహించాలని, మనం తీసుకునే ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించాలని, ప్రతి వినియోగదారుడు వస్తువులను కునేటప్పుడు ఖచ్చితంగా రసీదును పొందాలని, అలా పొందినప్పుడే వినియోగదారులకు హక్కులనేవి వర్తిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులచే వినియోగదారుల హక్కుల పై అవగాహన కల్పిస్తూ ప్రమాణం చేయించారు.అనంతరం విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కస్పాండెంట్ రెడ్డి గోపాల్ రావు హిరమండలం శ్రీ సత్య సాయి సేవ సంస్థల జోనల్ కన్వీనర్ బి సురేష్, కళాశాల ఏవో గొర్లె సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గజపతిరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శాంతారావు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాణిగ్రాహి వర్ధంతి సభ కోసం వానవానిపేటకు తరలిరండి
పలాస మండలం మామిడిపల్లిలో ప్రజా సంఘాల ప్రచారం

విశాలాంధ్ర - పలాస : విప్లవ కవి కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి 55వ వర్ధంతి ఈ నెల 22న శ్రీకాకుళం పరిధి పెద్దపాడు వానవానిపేట కాలనీలో జరగనున్న సభకు ప్రజలు తరలి రావాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం పలాస మండలం మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ సార జగన్, ఏఐకెయంయస్ నాయకులు జడ్డే అప్పయ్య, కర్రె అప్పారావులు కరపత్రాలను పంపిణీ చేస్తూ పాణిగ్రాహి సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అణగారిన కులాల కోసం, ఈదేశ విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పోరాట యోధుడు పాణిగ్రాహి అని వారన్నారు. పాణిగ్రాహి స్మారక సభకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు 22 ఆదివారం ఉదయం 10 గంటలకు వానవానిపేట కాలనీకి వచ్చి అమరవీరులకు అరుణాంజలి ఘటిస్తారని తెలిపారు. ఏడు ప్రజా సంఘాల నాయకులు వక్తలుగా పాల్గొంటారని వారు తెలిపారు. ఈ ప్రచారంలో రైతు కూలీ సంఘం ప్రతినిధులు వంకల కామరాజు, వంకల పున్నయ్య మెరిపింటి రాజారావు, మెరిపిండి గంగయ్య, వంకల తవిటయ్య, పీవోడబ్ల్యు ప్రతినిధులు మడ్డు నీలమ్మ, కర్రి భారతమ్మ, మామిడి జోగమ్మ, జెడ్డే చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కవిటి : రానున్న రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహనరావు, తహసిల్దార్ బి మురళీమోహన రావు అన్నారు. ఈ మేరకు బుధవారం వారు ఏవో దుర్గాప్రసాద్ కలసి పుటియాదల, చిన్నకర్రివాని పాలెం, పెద్దకర్రివాని పాలెం, బొరివంక, జగతి గ్రామాల్లో పొలాలను పరిశీలించి పొలం పిలుస్తోంది. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పొలాల్లోని రైతులకు పలు సూచనలు చేశారు. కోతలు ఎవరు కొయ్యవద్దని, కోసిన పంటను కుప్పలు వేసుకోవాలని,నూర్పు చేసిన ధాన్యంను సురక్షిత ప్రాంతంలో నిల్వ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి.శ్రీ కళ్యాణ్, సహాయకులు సమన్వయ, రైతులు బి.లక్ష్మీ ప్రసాద్, చిట్టిబాబు, అబ్బాయి, చక్రి, కిరణ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన మహిళా ఉపాధ్యాయిని పరామర్శించిన ఎంపీపీ

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బొర్రపుట్టుగ ఉపాధ్యాయునిపై బంగారం కోసం దాడి చేసిన క్రమంలో తీవ్ర గాయాలు పాలైన భైరిపురం గ్రామంలో ఉంటున్న ఉపాధ్యాయిని భారతిని బుధవారం ఎంపీపీ కడియాల పద్మ,ప్రకాష్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆభరణాలు ధరించి ఒంటరిగా బయటకు వెళ్లకూడదని సూచించారు. దీనిపై పోలీసులు అప్రమత్తంగా ఉండి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, పిరియా ఆనంద్, ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జోనంకిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం జోనంకి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధరావు పాల్గొని రైతులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కే రవీంద్ర భారతి, వ్యవసాయ అధికారి కే సురేష్ పలువురు పాల్గొని వ్యవసాయం సాగు చేసే కార్యక్రమం పై పలు విషయాలు వివరించారు. ఈ సమావేశంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

అధునాతన టెక్నాలజీతో ఇందన పొదుపు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : అధునాతన టెక్నాలజీతో ఇందనం పొదుపు చేయొచ్చని ఏపీఈపీడీఎల్ ఈఈ పి. యోగీశ్వర రావు అన్నారు. శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో బుధవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. సాంప్రదాయ ఇంధన వనరులు పరిమితంగా ఉన్నాయని చెప్పారు. శక్తి పరిరక్షణను ప్రోత్సహించడానికి, లైట్లు అవసరం లేనప్పుడు ఆపివేయాలన్నారు. లైటింగ్ సర్క్యూట్లు ఆన్, ఆఫ్ చేయడానికి ఇన్ఫ్రారెడ్ సెన్సార్స్, మోషన్ సెన్సార్స్, ఆటోమెటిక్ టైమర్లు, డిమ్మర్లు సోలార్ సెల్లను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీవీ రమణమూర్తి నాయుడు, ఈఈ(టెక్నికల్) సురేష్కుమార్, డీఈఈ జీవీ రమణమూర్తి, ఏఈ ఎస్.హరికృష్ణ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రామ్మోహన్నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జనసమ్మోహనుడు కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు అని, తండ్రికి తగ్గ తనయుడిగా తండ్రి ఆశయాలకు గొప్ప వారసుడిగా.. యావత్ భారత దేశ ప్రజలతో రామ్మోహన్ నాయుడు కీర్తింప బడుతున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 38వ పుట్టినరోజుమ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగు పెట్టిన పుష్కరకాలంలోనే కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన రామ్మోహన్నాయుడు క్రమశిక్షణ మనందరికీ ఆదర్శనీయమని తెలిపారు. 36 ఏళ్లకే కేంద్ర విమానయాన శాఖ మంత్రి పదవి, ఆసియా పసిఫిక్ దేశాల సమాఖ్య చైర్మన్గా ఎన్నిక, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొలి వరుసలో కూర్చునే అవకాశం రామ్మోహన్కే దక్కుతుందన్నారు. కరోనా మహమ్మారి ప్రజల ప్రాణాలను హరిస్తున్న సమయంలో మీరు అందించిన సేవలు మూడో కంటికి కూడా తెలియదని చెప్పారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంబులెన్స్లు, పేదలకు ఆహారం పంపిణీ, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో సిలిండర్లు ఏర్పాటు ప్రచారం కోరుకొని సేవా గుణం రామ్మోహన్నాయుడుకే సొంతమన్నారు. ఎంపీ ల్యాండ్ నిధులతో రామ్మోహన్నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు, శాశ్వత భవన నిర్మాణాలు ఆయన ఖ్యాతిని, కీర్తిని మరింత ఇనుమడింప చేస్తోందని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదాతలు రక్తదానం చేశారు. అనంతరం సుమారు 200 మందికి వస్త్రాలు అందజేశారు. అనంతరం సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో, కేంద్ర గ్రంథాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు మెండ దాసునాయుడు, పిసిని చంద్రమోహన్, బిర్లంగి రామ్మోహన్, పీరుకట్ల విశ్వప్రసాద్, దానేటి శ్రీధర్, మాదారపు వెంకటేష్, బోయిన గోవిందరావు, రెడ్డి గిరజ శంకర్, రెడ్డి శివ న్నారాయణ, అరవల రవీంద్ర, చౌదరి బాబ్జి, అంధవరపు సంతోష్, తోనంగి వెంకన్నయాదవ్, అరవల పెదబాబు, అంబటి రాజ్యలక్ష్మీ, దొండపాటి నవీన్, అల్లు తారక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పలాస : కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి కించరాప్ రామ్మోహన్ నాయుడు జన్మదిన సందర్భంగా బుధవారం పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, టిడిపి నాయకులు మరదల కామేష్ యాదవ్, గురిటి సూర్యనారాయణ, చిన్ని, కోరికాన శంకర్, సత్యం, చంద్రశేఖర త్యాడి, తిక్కల ఆనంద్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు వితరణ

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం ఆవరణలో బుధవారం పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు వితరణ చేశారు. తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకుడు, కోరాడ వేణుగోపాల స్వామి గుప్తా పుట్టిన రోజు సంధర్భంగా కార్మికులకు దుస్తులు పంపిణీ చేయటం జరిగింది. ఈ సంధర్భంగా పలువురు టిడిపి నాయకులు గుప్తాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ ఈవో, వి.ద్రాక్షాయిణి, టిడిపి నాయకులు, జామి వెంకటరావు, పీస కృష్ణ, బలగ ప్రహర్షకుమార్, తంగి తారకేశ్వరరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

OLD : BEHARA JAGANNATH
DOB : 14-06-1986
s/o BHIKARI BEHARA
Mother : RADHA BEHARA
Spouse : KRISHNA KUMARI BEHARA
ADD : 1-157, YAKKALA, KANCHILI, SRIKAKULAM
PIN : 532291 AP, INDIA.
NEW: NEYYALA BEHARA JAGANNADH
DOB : 14-06-1986
s/o BHIKARI BEHARA
w/o KRISHNA KUMARI BEHARA
ADD : PEDDA STREET, KESARIPADA Post, KANCHILI, YEKKALA, Dist: Srikakulam, Andhra Pradesh-532291.

డీజీపురం హైస్కూల్లో వినియోగదారులు వారోత్సవాలు ర్యాలీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : దండుగోపాలపురము హైస్కూల్‌లో వినియోగదారులు వారోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. విని యోగ దారుల హక్కులపై ప్రజలలో అవగాహన కలిగంచడానికి మేలుకో మేలుకో వినియోగదారుడా మేలుకో, అరికడదాము అరికడదాము ఆన్లైన్ మోసాలను అరికడదాము, వినియోగదారుడా మేలుకో నీ హక్కులను తెలుసుకో అనే నినాదాలు చేస్తూ దండుగోపాలపురము వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య, గైడ్ టీచర్ టి.భాస్కరరావు మాట్లాడుతూ, మనమంతా వినియోగదారులమని అందుకుగాను మనము ఒక వినియోగదారుడుగా మన బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాలని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల లోను, ప్రజల లోను చైతన్యము కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, దయాసాగర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా నేరం : జి.ఆర్.పి.హెచ్.సి. సోమేశ్వరరావు

విశాలాంధ్ర - పలాస : రైళ్ల ద్వారా గంజాయిని అక్రమంగా రవాణా చేయడం నేరమని, పట్టుబడిన వారిని అదుపులోకి తీసుకుంటామని జి.ఆర్.పి. హెచ్.సి. సోమేశ్వర రావు అన్నారు. బుధవారం పలాస రైల్వే స్టేషన్‌లో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి మరియు జిల్లా బాలల రక్షణ అధికారి ఆదేశాల మేరకు ఆర్‌పిఎఫ్ మరియు జిఆర్‌పి సిబ్బంది కలిసి చైల్డ్ హెల్ప్ డెస్క్ ఆధ్వర్యంలో రైలు ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ 18 ఏళ్ళ లోపు బాల బాలికలు ఆపదలో ఉన్నప్పుడు 1098కు సమాచారం అందించాలని తెలిపారు. ముత్తు పదార్థాల నిర్మూలన, గంజాయి అక్రమ రవాణా పై అవగాహన కల్పించారు. అలాగే అక్రమ రవాణాకు గురవుతున్న పిల్లలు, బాల కార్మికులు, బిక్షాటన గురించి చైల్డ్ హెల్ప్ డెస్క్ సూపర్ వైజర్ బాలసరస్వతి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్.పి.ఎఫ్ కానిస్టేబుల్‌లు ముదిలి, లత మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

నిర్మించిన నాడీ పిట్లకు బిల్లులేవి... గుత్తేదార్లు ఆందోళన

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన అంగన్వాడి మిగతా ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో మంజూరు చేసిన నాడీపిట్లు నిర్మాణాలకు ప్రభుత్వ నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం మాటకు అధికారుల ఆదేశాలకు అంగీకరిస్తూ స్థానిక గుత్తేదారు శరవేగంతో నిర్మాణాలను చేపట్టారు. అనేక బాధలు ఉన్నప్పటికీ నిర్మాణాలు పూర్తి చేశారు. ఇంతవరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను తక్షణమే అందజేయాలని గుర్తియ్యదారులు కోరుతున్నారు. ఈ విషయాన్ని సారవకోట పంచాయతీరాజ్ జై గేదెల భార్గవ్ వివరణ కోరగా బిల్లులన్నీ డీఈకి అందజేశామని త్వరలో బిల్లులు మంజూరు చేస్తామని భార్గవి హామీ ఇచ్చారు.

20న బీఆర్ఎయూలో మూడేళ్ల లా కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలోని మూడేళ్ల లా కోర్సులో మిగులు సీట్ల భర్తీకి ఈ నెల 20న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. లాసెట్-2024 రాసిన అభ్యర్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు నిర్దేశించిన తేదీన లాసెట్ ర్యాంకు కార్డు, టీసీ, ఇతర సర్టిఫికేట్లతో హాజరుకావాలన్నారు. రూ.1,000 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిఉంటుందన్నారు.

చైన్ స్నాచర్ల నుంచి రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర - కవిటి : మహిళలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్న చైన్స్నాచర్ల నుంచి రక్షణ కల్పించాలని జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ కోరారు. ఈ మేరకు కవిటి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ ఆర్. కుర్మా రావును బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కవిటి ఉద్దానం ప్రాంతంలో మహిళలు, ఉపాధ్యాయిలే లక్ష్యంగా చైన్స్నాచర్లు తరచు దొంగతనాలు జరుగుతున్నాయని వాటిపై దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగమయ్య కొండ కూర్మన్న చెరువు కబ్జా...!

- చదును చేసి చుట్టేస్తున్నారు - కొండ నీరు అంతా చెరువులోకి

- అధికారులను ఏమార్చి - రాజకీయ ముసుగులో

విశాలాంధ్ర - ఆమదాలవలస : బంజరైన, ఇనామైన, ప్రభుత్వ భూమైన, పట్టా భూమి అయిన చివరకు చెరువు గర్భమైనా కబ్జాకు కాదేది అనర్హం అన్నట్టు ఆక్రమణ దారుల తీరు ఉంది. ప్రభుత్వ భూములకు చెరువులకు రక్షణ లేకుండా పోయింది. ఆమదాలవలస మండలం గాజుల కొల్లి వలస పరిధి సుప్రసిద్ధ శైవ క్షేత్రం సంగ మేశ్వని కొండ వద్ద ఉన్న చిన్న కూర్మన్న చెరువు ఆక్రమణకు గురవుతుంది. ఈ ప్రాంతంలో చెరువు లను మింగేసే ఘనులు పక్కా ప్లాన్ తో ముందుకు సాగుతున్నారు. ముందుగా చెరువును గుర్తించి అభివృద్ధి పేరిట గట్లు శుభ్రం చేస్తామని అధికారుల వద్ద వల్ల వేస్తారు. వారు కూడా రాజకీయ ఒత్తిడు లు లేకపోతే వారికి అందవలసిన తీసుకొని మిన్నుకుంటారు. అనంతరం రాజకీయ నాయకులు వద్ద ఆ ప్రాంత అభివృద్ధికి సూత్రప్రాయమైన సూచనలు చేస్తారు. ఆ ఫోటోలను సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసి వారు ఆక్రమించవలసిన ప్రాంతానికి చేరుకొని దర్జాగా కబ్జాలకు పాల్పడుతుంటారు. ఆ తరహా లోనే సంగమయ్య కొండ వద్ద ఉన్న చిన్న కూర్మన్న చెరువు ఆక్రమణలకు శ్రీకారం చుట్టారు. సర్వేనెంబర్ 243లో 18 విస్తీర్ణం ఎకరా 90 సెంట్లు. ఖాతా నెంబర్ 20000506 చెరువు గర్భాన్ని చదు ను చేసే ప్రక్రియను ప్రారంభించారు.

చదును చేసి చుట్టేస్తున్నారు... అభివృద్ధి పేరిట గట్లను తమ సొంత ఖర్చులతో చదును చేసి సేవా భావాన్ని ప్రదర్శిస్తారు. లోలో వల ఉన్న మాస్టర్ ప్లాన్ తో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పేరిట సొంతం చేసుకునేందుకు పావులు కదుపు తారు. ఇప్పటికే ఆ ప్రాంతంలోని సగం భూముల ను ఆధ్యాత్మికత ముసుగులో కబ్జా చేశారు. చెరు వును చదును చేసి ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయాలు, సంగమేశ్వరం తిరునాళ్ల సమయంలో వివిధ ఆటల మంటపాలను వేసి వారి వద్ద నుంచి అధిక మొత్తంలో వసూలు చేసేందుకు వ్యూహాన్ని రచించారు. ఈ భూముల ఆక్రమణలో సూత్రధారులపై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

కొండ నీరంతా చెరువులోకే... వర్షాలు కురిస్తే ఆ కొండ ప్రాంతంలో మీరు మొత్తం ఈ చెరువులోకి వస్తుంది. దీని ద్వారా దిగువన ఉన్న పంట పొలాల్లోకి అక్కడ నుంచి గడ్డకి వరద నీరు పోతుంది. అటువంటి చెరువును అభివృద్ధి పేరుతో ఆక్రమించడంతో ఆ ప్రాంతంలోని కొండ నీరు ఎటు పోతుందో అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ భూమి కావడంతో ఆక్రమణదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారు. రెవి న్యూ అధికారులు చర్యలు చేపట్టేందుకు ఉపక్రమించే సాహసం చేయలేకపోతున్నారు. రాజ కీయ ఒత్తిళ్లు ఉంటాయని అభిప్రాయంతో ఫిర్యాదులు వస్తే చర్యలు చేపడుతాం అని వెనుక తగ్గు తున్నట్లు తెలుస్తోంది.

సుప్రీం ఆదేశాలు భేఖాతర్... చెరువు గర్భాలను ఆక్రమించరాదన్న ఉన్నత ధర్మాసనం ఆదేశాలను సైతం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. రెవిన్యూ అధికా రులు సైతం రాజకీయ ఒత్తిళ్ల కారణంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్ట లేకపోతున్నారు. ప్రసిద్ధ సంగమేశ్వర కొండ ప్రాంతంలోని చెరువును అభి వృద్ధి పేరిట కబ్జా చేస్తున్నప్పటికీ స్థానికంగా ఇటీ వల నూతనంగా ఇల్లు నిర్మించుకున్న ఓ రెవెన్యూ ఉద్యోగి ఆక్రమణదారునికి వత్తాసు పలుకుతున్నా రని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటు వంటి ఆక్రమణదారులపై జిల్లా ఉన్నతాధికారులు పరిశీలన చేసి చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : మండల పరిషత్ నిధులతో నిర్మాణం చేపడుతున్న రహదారి పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు పాటించాలని ఎం.పి.పి, ఆరంగి మురళీధర్ అన్నారు. బుధవారం మండలంలోని సత్యవరం గ్రామంలో ఎర్రసాని చెరువు నుండి సత్యవరం టవర్ వరకూ మండల పరిషత్ నిధులు రూ.50 లక్షలతో నిర్మాణం చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు రహదారులు నిర్మాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ జె.ఈ, బగ్గు నర్సింగరావు, కాంట్రాక్టర్, రఘురాం, వార్డు మెంబర్, నీలంరాజు పాల్గొన్నారు.

ఒడిస్సా ధాన్యం దిగుమతి చేస్తే.. మేము పండించిన ధాన్యం మాటేమిటి?

విశాలాంధ్ర - నందిగాం : మండలం పెంటూరు వెంకటేశ్వర రైస్ మిల్లు వద్ద ధాన్యం లోడుతో రెండు లారీలు బుధవారం ఉదయం ఆగి ఉండడంపై అవి ఒడిస్సా కి చెందిన ధాన్యమని రైతుల్లో కలకలం మొదలైంది ధాన్యం దిగుమతి చేసుకుంటే మేము పండించుకున్న దాన్యం ఎవరుకొంటారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. గతేడాది కూడా ఒడిస్సా రాష్ట్రం నుంచి కొంతమంది రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం దిగుమతి చేసుకున్నారని రైతులు ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అవి ఒడిస్సా ధాన్యం కావని కంచిలి మండలం నుంచి తెప్పించుకున్నారని తహసీల్దార్ సోమేశ్వరరావు పేర్కొన్నారు.

రాణితో గంజాయి అన్వేషణ

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక పోలీసులు గంజాయి నియంత్రణలో భాగంగా పురుషోత్తపురం గ్రామ పరిధిలో పలు ప్రాంతాల్లో పోలీస్ జాగిలం రాణితో తనిఖీలు నిర్వహించారు. సరిహద్దు ప్రాంతం ద్వారా గంజాయి రవాణపై ప్రత్యేక దృష్టితో బుధవారం పురుషోత్తపురం వద్ద కార్డన్ సెర్చ్ చేపట్టామని పట్టణ ఎస్సై ఈ. చిన్నంనాయుడు తెలిపారు. నిషేదిత పదార్థాలను పసిగట్టే 'రాణి' సేవలతో అనువణువు జల్లెడ పట్టగలిగామని ఆయన తెలిపారు.

మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్...

విశాలాంధ్ర - ఆమదాలవలస : గాజుల కొల్లివలస గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దామోదర పద్మ హత్య కేసులో నిందితుడైన సొండి సురేష్ ను ఆమదాలవలస పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. బుధవారం పోలీస్ సర్కిల్ కార్యాలయం డి.ఎస్.పి సిహెచ్ వివేకానంద విలేకరులతో మాట్లాడుతూ గాజుల కొల్లివలస గ్రామానికి చెందిన దామోదర పద్మను భర్త దామోదర కృష్ణ ఇటీవల మరణించడంతో పద్మ తన ఇంటి వద్ద కిరాణా షాపు పెట్టుకుని జీవిస్తున్నట్లు వివరించారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన సొండి సురేష్ ఆమెతో చనువుగా ఉంటూ తరచూ ఫోన్లో మాట్లాడుతూ అవసరానికి డబ్బులు తీసుకుని అక్రమ సంబంధం పెట్టుకోగా సుమారు మూడు నెలల నుండి పద్మ ముద్దాయి అయిన సురేష్ తో మాట్లాడకుండా వేరే వారితో చనువుగా ఉండి వారి ఇరువురు తో అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో సురేష్ ఎలా అయినా పద్మను చంపాలనే ఉద్దేశ్యముతో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 9:30 సమయంలో తనతో తీసుకుని వచ్చిన పదునైన బాకుతో అందరూ చూస్తుండగా పద్మ యొక్క ఎడమ వైపు, చాతి పైన పొడిచి కిందకు తోసివేసి శ్రీ సంగమేశ్వర కొండపైకి పారిపోయి దాక్కొని అప్పటినుండి అందరి ముందు పద్మాను చెడ్డ దానిలా చిత్రీకరించాలని ఉద్దేశంతో తనతో శారీరకంగా కలిసినప్పుడు ఫోన్లో వీడియో తీసి ఉంచిన వాటిని పద్మ యొక్క వాట్సాప్ ను తన ఫోన్ క్యూ ఆర్ కోడ్ ద్వారా పెట్టుకుని అందులో గ్రూప్ క్రియేట్ చేసి అందులో వారితో శారీరకంగా కలిసిన వీడియోలను పెట్టగా సొండి సురేష్ లొకేషన్ ఆధారంగా సంగమేశ్వర కొండ దగ్గర పోలీసులు అదుపులో తీసుకొని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి సిహెచ్ వివేకానంద తెలియపరిచారు. సొండి సురేష్ 2023 జూన్ నెలలో పోలాకి మండలం ప్రియా గ్రహం కు చెందిన ఒక మహిళ వాలంటీర్ని వేధింపులు గురిచేసి ఆమె ఫొటోస్, వీడియోస్ ఉన్నాయని చెప్పినట్లు వినకపోతే సోషల్ మీడియా గ్రూపులో పెడతానని బెదిరించినాడు. దీనిపై అప్పట్లో పోలాకి పోలీస్ స్టేషన్లో కూడా కేసు నమోదు అయినట్లు విచారణలో తేలిందని డిఎస్పి వివరించారు. ముద్దాయి ని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. పై కేసు ముద్దాయి ని అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించడం లో ప్రతిభ కనబరిచిన సీఐ సత్యనారాయణ కు, ఎస్ ఐ కే వెంకటేష్ కు మరియు పోలీస్ సిబ్బందికి డిఎస్పి వివేకానంద ప్రత్యేకంగా అభినందించారు.

సర్వ వ్యాధి నివారణకు ఏకైక సాధనం ఆయుర్వేదం
సీనియర్ వైద్య అధికారి డాక్టర్ పి.జగదీష్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సర్వవ్యాధి నివారణకు ఆయుష్ శాఖ ఆధీనంలో మందులు ఉన్నాయని.. ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా చికిత్స తోపాటు అవసరమైన మందులు కూడా రోగులకు అందిస్తామని శ్రీకాకుళం జిల్లా ఆయుష్ విభాగం సీనియర్ వైద్యఅధికారి డాక్టర్ పి. జగదీష్ అన్నారు. బుధవారం శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో వాకర్స్ కు అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయుష్ విభాగం, కేంద్ర ప్రభుత్వ ఆయుష్ విభాగం సారధ్యంలో నెల రోజుల పాటుదేష్ కా .ప్రకృతి పరీక్షాన్ అభియాన్ పేరుతో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. భారతీయ ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఆయుర్వేదం అని కొనియాడారు. ఆయుర్వేద వైద్యానికి ప్రాచుర్యం కల్పించే దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాత్రమేనని కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆయుర్వేదానికి అగ్ర తాంబూలం ఇస్తున్నారని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 36 ఆయుర్వేద ఆస్పత్రులు, 8 జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఆస్పత్రులు నడుస్తున్నాయని అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఆయుష్ విభాగం ఆస్పత్రి ఉందని. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయుర్వేదం వైద్యం పొంది స్వస్థత చేకూరే రోగులు వారి స్వీయ అనుభవాలు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఇంటాఖ్ సహాయ కన్వీనర్ వావిలపల్లి జగన్నాథ నాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ గవర్నర్ జి. ఇందిరాప్రసాద్, సీనియర్ తెలుగు అధ్యాపకులు బొడ్డేపల్లి ప్రసాద్ రావు, రిటైర్డ్ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కూన వేణుగోపాల్, గేదెల లక్ష్మీ, మహిళా డిగ్రీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అడపా మోహన్ రాజ్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గోలీ ఉమా మహేశ్వర రావు,ఎం. మల్లిబాబు రిటైర్డ్ మండల విద్యా శాఖ అధికారి సెంచులావు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులుగా సతీష్, సురేష్

విశాలాంధ్ర - రణస్థలం : శ్రీకాకుళం జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు గా రణస్థలం మండలం నుంచి ఇద్దరు తిప్పాన. సతీష్, తిప్పాన. సురేష్ లు నియమితులయ్యారు. వారికి బుధవారం సాయంత్రం రణస్థలం మండలం జె ఆర్ పురం పంచాయతీ లో మాజీ ఎంపీపీ డీజీఎం ఆనంద్ రావు ఆధ్వర్యం లో దుశ్శాలువతో ఘన సన్మానం చేశారు.. ఈ కార్యక్రమం నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ డీజీమ్ ఆనందరావు, డీజీఎం వసంత రావు, డీజీఎం శ్రీనివాస్ రావు టిడిపి నాయకులు తిప్పాన రమణ మరియు డీజీఎం టీమ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో బెల్లపు ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట సర్కిల్ పరిధిలో మందస మండలం చావరాయి పరిసర ప్రాంతాల్లో 600 లీటర్ల బెల్లపు ఊటలతో పాటు 50 లీటర్ల నాటుసారాయిని సంబంధిత అధికారులు, సిబ్బంది ధ్వంసం చేశారు. సోంపేట ఎక్సైజ్ సీఐ కె.బేబి ఆధ్వర్యంలో సోంపేట, నరసన్నపేట ఎక్సైజ్ సిబ్బంది, ఎస్‌టిఎఫ్ విజయవాడ, ఎఈఎస్‌టిఎఫ్ పలాస, మొబైల్ పెట్రోలింగ్ పార్టీ ఇచ్ఛాపురం పాల్గొన్నారు.

వృద్ధుల సేవలో మహాత్మా యువజన సంఘం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో మహాత్మా యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి ముఖ్య అనుచరుడు, పాత్రకొండ గ్రామస్తుడు డి.శివ సహకారంతో దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శేషగిరి, మాజీ సర్పంచ్ పాతిన కృష్ణమూర్తి, కూటమి నాయకులు రత్నాల వాసు, తదితరులుతో పాటు సర్పంచ్ పాతిన శేషగిరి, కృష్ణారావు, నాని, కిల్లంశెట్టి కృష్ణారావు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

బారువను అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం బారువ మేజర్ పంచా యతీ అనేక సమస్యలతో ఇంకా అభివృద్ధికి నోచు కోలేదని ఈ గ్రామంపై దృష్టి సారించి అభివృద్ధి చేపట్టాలని కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును బారువకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మద్దు కుమార్ విజ్ఞప్తి చేశారు. రామ్మోహన్‌నాయుడు జన్మదినం సందర్భంగా ఆయనను బుధవారం న్యూఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బారువ బీచ్ ఎంతో ప్రసిద్ధి చెందినది అయినప్పటికీ అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని కోరారు. బీచ్ సుందరీకరణ పనులు చేపడితే గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి చెందు తుందని కోరారు.

ఘనంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టుగ వద్ద కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కేక్ ను ఏర్పాటు చేసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ చేతుల మీదుగా కట్ చేయించారు. అనం తరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కవిటి చింతామణి అమ్మవారు ఆలయంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, తెదేపా మండల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ నాయకులు బెందాళం రమేష్, సంతోష్ కుమార్ పట్నాయక్, బి. తిరుమల కుమార్,కోర్రాయి వాసు యాదవ్,మణి చంద్రప్రకాష్, భీమారావు రౌల్లో, తమరాల హరినాద్, వి.రంగారావు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలం లోని బెజ్జిపుట్టుగ గ్రామంలో గల శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పొందల కృష్ణారావు, కుమారి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా అర్చకులు సత్యం స్వామి, రాజు స్వామి,రాజేష్ స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జన్మదిన వేడుకలను స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలో స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవ కుమార్ చేతుల మీదగా కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో శ్రీ సత్య సాయి సేవ సమితి ద్వారా రామ్మోహన్ నాయుడు పేరు మీద సత్యసాయి సేవ సమితి నిర్వాహకులు ప్రత్యేక పూజలు జరిపించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రేమగా అభిమానంగా చూసుకునే నాయకుడు ఒక్క ఎంపీ రామ్మోహన్ నాయుడు అయినని అన్నారు. కరోనా మహమ్మారి ప్రజల ప్రాణాలను హరిస్తున్న సమయంలో వీరు అందించిన సేవలు మూడో కంటికి కూడా తెలియదని గుర్తుతెచ్చుకున్నారు. అతి చిన్న వయసులోనే కేంద్ర విమానయాన శాఖ మంత్రి పదవి, ఆసియా పసిఫిక్ దేశాల సమాఖ్య చైర్మన్ గా ఎన్నిక పొంది, పార్లమెంట్ సమావేశాలలో తొలి వరుసలో కూర్చొని మన జిల్లా అభివృద్ధి చేయడానికి అనుక్షణం కృషి చేస్తున్న నాయకుడు మన నియోజకవర్గానికి చెందడం మన నాయకుడు కావడం ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, సుందరమ్మ, పోలాకి షణ్ముఖరావు, ఇప్పిలి జగదీష్, దమయంతి, ప్రసాద్ రెడ్డి, రామచంద్రరావు, చిన్నయ్య రెడ్డి, రాజారావు, బాలకృష్ణ, రాంప్రసాద్, టీఎస్ ఎన్ రమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టిన రోజు వేడుకలు కొత్తూరు మండలంలో గ్రామాల్లో టీడీపీ. కార్యాకర్తలు నిర్వహించారు. బలద గ్రావం లో ఆ పార్టీ నాయకులు మా మాతల గాంధీ, ఆధ్వర్యంలో జరిగాయి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు , పొన్నుటూరి. గ్రామం లో సర్పంచ్ ఎద్దు చామంతి గ్రామ టీడీపీ యువనేత వై.సంతోష్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు ,కొత్తూరు లో టిడిపి సీనియర్ నేత, మాజీ వైస్ ఎంపీపీ అగతముడి బైరాగి నాయుడు.ఆధ్వర్యం లో జరుగాయి నాయుడు కెక్ కట్ చేశారు పారాపురంలో కూడా రామన్న పుట్టిన రోజు వేడుకలు గ్రాండ్‌గా జరుగాయి.



హిరమండలం : ఘనంగా బుధవారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీ లో మండల టిడిపి అధ్యక్షులు యాళ్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని టీడీపీ కార్యకర్తలు అభిమానులు నాయుకులు పాల్గొని కేక్ కట్ చేసి కేక్ ను ప్రజలు కు పంచి పెట్టారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిండు నూరేళు ఆరోగ్యం గా జీవించాలని కోరుకున్నారు. మరెన్నో మంచి పదవులు అధిరోహించి ప్రజలు మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎం జి ఆర్ యువ సేన అడ్వోక్షులు. పోతురాజు శ్రీధర్, టిడిపి నాయకులు పిన్నింటి అప్పలరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

సోంపేట : సోంపేట పట్టణంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి ఆనందోత్సాహాలను పంచుకున్నారు. సమర్థుడైన నాయకుడికి కేంద్రంలో ఉన్నతమైన పదవి రావడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఆయన నేతృత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్రాడ శ్రీనివాస్, సూరాడ చంద్రమోహన్, బీన ఆనంద్, మద్దు రాజారావు, దున్న జోగారావు, కాంచన రాఘవరావు, తెల్లి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.